ఆడిటింగ్ ప్రక్రియ ప్రారంభం

మంచిర్యాలటౌన్, జనవరి 23: మంచిర్యాల మున్సిపాలిటీలో వార్షిక ఆడిటింగ్ ప్రణాళిక ప్రక్రియ ప్రారంభమైంది. ఆడిటింగ్ శాఖకు చెందిన ఆరుగురు సభ్యుల బృందం మున్సిపల్ కార్యాలయంలో ఈ ఏడాదికి సంబంధించి లావాదేవీల రికార్డులను పరిశీలిస్తున్నారు. ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్, రెవెన్యూ, అడ్మినిస్ట్రేషన్ విభాగాలకు చెందిన ఫైళ్లను వారు పరిశీలించనున్నారు. ఈ స్పెషల్ ఆడిట్ టీం హెడ్‌గా కే రవిబాబు వ్యవహరిస్తుండగా, సభ్యులుగా ఎం రమేశ్, ఖాజా అక్తర్ అలీ, ఎన్ సుధీర్, ఎం కిషన్, టీ మురళి ఉన్నారు.

గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

బెల్లంపల్లి, జనవరి 23:ప్రభుత్వ మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలని స్థానిక మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ షబానా అన్సారీ తెలిపారు. మైనార్టీ గురుకులంలో ఐదవ తరగతిలో 40 సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు. 2024-25 విద్యాసంవత్సరానికి ఐదవ తరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేవానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని వెల్లడించారు. ఆన్‌లైన్‌లో ఫిబ్రవరి 6వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 7, 8, 9 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల కోసం నేరుగా పాఠశాలకు వచ్చి సర్టిఫికెట్లు అందజేయాలని తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 40 సీట్లు, బైపీసీలో 40 సీట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 7386901549, 7569349040 నంబర్‌లలో సంప్రదించాలని సూచించారు.

చెన్నూర్ పట్టణంలో..

చెన్నూర్, జనవరి 23: చెన్నూర్ పట్టణంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలలో ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ దేవేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతిలో కొత్త ప్రవేశాలు, 6, 7, 8 తరగతులకు ఖాళీగా ఉన్న మైనార్టీ సీట్లకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అర్హులైన విద్యార్థులు ఫిబ్రవరి 6 వరకు ఆన్‌లైన్‌లో కాని, నేరుగా పాఠశాలలో కాని దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో సంబురాలు

జన్నారం, జనవరి 23 : రాష్ట్ర ఎన్ఎస్‌యూ అధ్యక్షుడు బల్మూరి వెంకట్ ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైనందున మండల కేంద్రంలోని ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు సోయల్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం ఎదుట పటాకులు కాల్చి, స్వీట్లను పంచిపెట్టి సంబురాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏనుగు సుభాష్‌రెడ్డి, జీ మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ ఫోరం జిల్లా అధ్యక్షుడు మహ్మద్ రియాజొద్దీన్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు దుమల్ల రమేశ్, ఇందయ్య, ఫసీఉల్లా, గంగన్న యాదవ్, రజాక్ తదితరులున్నారు

పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టాలి

నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీవో

తాండూర్, జనవరి 23 : పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టాలని ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ కార్యదర్శులను, సిబ్బందిని ఆదేశించారు. ఏరియా ఆఫీసర్స్ ఆప్ ఇన్‌స్పెక్షన్‌లో భాగంగా మంగళవారం అచ్చలాపూర్ గ్రామ పంచాయతీని ఎంపీడీవో సందర్శించారు. గ్రామపంచాయతీ పరిధిలోని నర్సరీని పరిశీలించి మొలకలు లేని బెడ్‌లలో విత్తనాలను నాటాలని, బెడ్‌లలో గడ్డి లేకుండా తీసివేసి ప్రైమరీ బెడ్‌లలో కూడా విత్తనాలను నాటి మొలకలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. అవెన్యూ మొక్కలకు నీరు పట్టించి కాపాడాలని ఆదేశించారు. మండల ప్రాథమిక పాఠశాల ప్రహరీ గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రతి రోజూ పనులు నిర్వహించాలని ఆదేశించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి క్రాంతికుమార్ ఉన్నారు.

రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన ఉండాలి

- ఫిబ్రవరి 14 వరకు అవగాహన కార్యక్రమాలు
- జిల్లా రవాణా శాఖ అధికారి లెక్కల కిష్టయ్య

అవగాహన కార్యక్రమాలను నిర్వహించేందుకు ఎంపిక చేసిన విద్యార్థులతో రవాణా శాఖ అధికారులు

మంచిర్యాల ఏసీసీ, జనవరి 23 : రోడ్డు భద్రతా నిబంధనలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు మంచిర్యాల జిల్లా రవాణా శాఖ అధికారి లెక్కల కిష్టయ్య తెలిపారు. మంగళవారం ఎంవీఐ రాహుల్, ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ ఉదారి చంద్రమోహన్ గౌడ్‌తో కలిసి జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. వీరంతా 37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఈ నెల 15 నుంచి ఫిబ్రవరి 14 వరకు రవాణా శాఖ నిర్వహించే అవగాహన కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. ప్రతి రోజూ ఎంపిక చేసిన పాఠశాలలు, కళాశాలలకు, మార్కెట్ ఏరియాలకు వెళ్లి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఇందుకోసం 18 మంది విద్యార్థులను ఎంపిక చేసి, వారికి కార్యాలయంలో పలు అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. అనంతరం ట్రాఫిక్ నిబంధనలు పాటించే సూచిక బోర్డులు గల పుస్తకాలను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటరు దినోత్సవంపై విద్యార్థులకు పోటీలు

మంచిర్యాల అర్బన్, జనవరి 23 : ఈ నెల 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సైన్స్ కేంద్రంలో విద్యార్థులకు జిల్లా స్థాయి ఉపన్యాసం, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఉపన్యాస పోటీలో శివరంజని, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల మంచిర్యాల మొదటి బహుమతి, డీ హాసిత చిన్న మున్సి పబ్లిక్ స్కూల్ చెన్నూర్ ద్వితీయ బహుమతి, ఆదిబా సాహెర్ స్లేట్ హై స్కూల్ జన్నారం తృతీయ బహుమతి సాధించారు. వ్యాసరచన అంశంలో గెడ్డం సందేశ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిష్టాపూర్ ప్రథమ బహుమతి, గుండా వైష్ణవి సెవెన్ హిల్స్ హై స్కూల్ మంచిర్యాల ద్వితీయ బహుమతి, ఎం హారిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుశ్నపల్లి తృతీయ బహుమతి సాదించింది. ఈ పోటీలను సమగ్ర శిక్ష కో ఆర్డినేటర్లు దరి రాజ్‌కుమార్, సత్యనారాయణమూర్తి, జిల్లా సైన్స్ అధికారి మధుబాబు నిర్వహించారు. న్యాయ నిర్ణేతలుగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీమతి రాజేశ్వరి, శ్రీ రాజన్న, నరసింహులు వ్యవహరించారు. విజేతలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందించనున్నారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను డీఈవో యాదయ్య అభినందించారు.

పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన విద్యార్థులు

టీజీజేఎల్ఏ క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఐఈవో , అసోసియేషన్ నాయకులు

మంచిర్యాల అర్బన్, జనవరి 23 : తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ క్యాలెండర్‌ను మంచిర్యాల జిల్లా ఇంటర్మీడియట్ అధికారిని శైలజ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బండి ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ షఫీయొద్దీన్, కార్యదర్శి కందుల రాజయ్య, రాష్ట్ర కౌన్సిలర్ ఎం రామయ్య, మహిళా కార్యదర్శులు టీ శైలజ, అరుణావతి, షజీయా, మంజుల పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో..

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఎన్‌వో, ఉపాధ్యాయులు

దండేపల్లి జనవరి 23 : దండేపల్లి మండల కేంద్రంలో మండల్ నోడల్ ఆఫీసర్ చిన్నయ్య చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 2024 సంవత్సర క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎన్‌వో చిన్నయ్య మాట్లాడుతూ టీఎస్ యూటీఎఫ్ సంఘం ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాడుతున్నదని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కొట్టె చంద్రమౌళి మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న డీఏలతో పాటు అన్ని రకాల బిల్లులను ప్రభుత్వం చెల్లించాలన్నారు. బదిలీలు, ఉద్యోగోన్నతులు నిర్వహించాలన్నారు. కేజీబీవీ, యూఆర్ఎస్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తులసీపతి, ఉపాధ్యక్షుడు సతీశ్, సీనియర్ కార్యకర్తలు రామయ్య, రవీందర్, ప్రమోద్ కుమార్, దేవయ్య, రాములు, హరికృష్ణ, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

సింగిల్ విండో చైర్మన్‌కు జాన్సన్ నాయక్ పరామర్శ

శీలం రమేశ్‌ను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ ఖానాపూర్ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్‌నాయక్

జన్నారం, జనవరి 23 : మండలంలోని పొనకల్ సింగిల్ విండో చైర్మన్ శీలం రమేశ్ వారం క్రితం ద్విచక్రవాహనం ఢీకొన్న ప్రమాదంలో కాలు విరగడంతో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకొని ఆయనను మంగళవారం ఖానాపూర్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్‌నాయక్ పరామర్శించారు. రోడ్డు ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యంపై పలు సూచనలు చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుర్రం రాజారాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి సులువ జనార్దన్ జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి సిటిమల్ల భరత్‌కుమార్, సర్పంచ్ జక్కు భూమేశ్, వైస్ ఎంపీపీ సుతారి వినయ్, సుశీల, పేరం శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

గూడెం ఆలయంలో చోరీ కేసులో ఇద్దరికి మూడు నెలల జైలు

దండేపల్లి, జనవరి 23: గూడెంలోని సత్యనారాయణ స్వామి ఆలయంలో ఆగస్టు 30న అర్ధరాత్రి జరిగిన దొంగతనం కేసులో ఇద్దరికి మూడు నెలల పది రోజుల జైలు శిక్షను లక్షెట్టిపేట సివిల్ జడ్జి, జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్‌క్లాస్ కోర్టు జడ్జి ఎండీ అసదుల్లా షరీఫ్ విధించినట్లు దండేపల్లి ఎస్ఐ కే ప్రసాద్ తెలిపారు. ఆగస్టు 30న ఆలయంలో పాశం ప్రణీత్, మహ్మద్ ఉమర్ ఫారూఖ్ చోరీ చేసినట్లు రుజువు కావడంతో ఇద్దరికి మూడు నెలల పది రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ కే ప్రసాద్ పేర్కొన్నారు.

సోమగూడెంలో హైమస్ట్ లైట్లు ప్రారంభం

కాసిపేట, జనవరి 23 : సోమగూడెం భరత్ కాలనీ గ్రామ పంచాయతీలో పలు కాలనీల్లో హైమస్ట్ లైట్లను సర్పంచ్ ప్రమీలాగౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు. డీఎంఎఫ్‌టీ నిధుల నుంచి ఒక్కో హైమస్ట్ లైట్‌కు రూ.2 లక్షలు వెచ్చించి పలు ప్రధాన కూడళ్ల వద్ద మూడు చోట్ల ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ ప్రమీలా గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జాడి ప్రమీల, చొప్పదండి తిరుపతి, ఉస్కమల్ల వివేక్, కో ఆప్షన్ పిండి సారయ్య, చిలుముల పోశం పాల్గొన్నారు.

హైమస్ట్ లైట్లను ప్రారంభిస్తున్న సర్పంచ్ ప్రమీలాగౌడ్

పెయింటింగ్ పోటీల్లో ప్రతిభ

పెయింటింగ్ పోటీల్లో బహుమతులు సాధించిన విద్యార్థులు

మంచిర్యాల అర్బన్, జనవరి 23 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో 'పరీక్ష పే చర్చ' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. ప్రథమ బహుమతి తన్మయి, ద్వితీయ బహుమతి అశ్రిత, తృతీయ బహుమతి ఎం వైష్ణవి, నాల్గవ బహుమతి సింధూజ, ఐదవ బహుమతి జశ్వంత్ విజేతలుగా నిలిచారు. న్యాయ నిర్ణేతలుగా వెంకటస్వామి, అశోక్, శంకరయ్య వ్యవహరించారు.

బాలిక ప్రసవానికి కారణమైన యువకుడిపై పోక్సో కేసు

మంచిర్యాల ఏసీసీ, జనవరి 23 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ దవాఖానలో ప్రభుత్వ బాలికల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న హమాలీవాడకు చెందిన 14 ఏండ్ల బాలిక సోమవారం ప్రసవించి పాపకు జన్మనిచ్చిన ఘటన జిల్లా వ్యాప్తంగా కలకలం రేపింది. చైల్డ్ వెల్ఫేర్ (శిశు సంక్షేమ శాఖ) అధికారులు, పోలీసు అధికారులు మంగళవారం దవాఖానకు చేరుకొని పూర్తి వివరాలను బాలిక తల్లిని, బాలికను అడిగి తెలుసుకొని విచారణ చేపట్టారు. బాధితురాలు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..బెల్లంపల్లికి చెందిన ఫర్హాన్ అనే యువకుడు తరచుగా పాఠశాల వద్దకు వచ్చి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ దవాఖానలో కంపౌండర్‌గా పని చేస్తున్నానని పరిచయం చేసుకొని బాలికకు మాయ మాటలు చెప్పి లోబరుచుకున్నట్లు తెలిపారు. ఫర్హాన్ చివరగా 2023 జూలైలో కలిసినట్లు బాలిక చెప్పిందని వెల్లడించారు. అతనికి సంబంధించిన వివరాలు, అడ్రస్ గానీ బాలికకు తెలియకపోవడం గమనార్హం. బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఫర్హాన్‌పై పోక్సో కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. తల్లి, బిడ్డ క్షేమంగానే ఉన్నారని, ఎంసీహెచ్‌లోనే చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు. చికిత్స అనంతరం బాలికకు పుట్టిన పాపను శిశు సంక్షేమ శాఖకు తరలిస్తామని అధికారులు చెప్పడంతో బాలిక తల్లి ఇందుకు ఒప్పుకోలేదని తెలిసింది.

ట్రాక్టర్ బోల్తాపడి ఒకరి మృతి

పరంధామాచారి (ఫైల్)

దండేపల్లి జనవరి 23 : మండలంలోని కొండాపూర్‌కు చెందిన చిలుకూరి పరంధామాచారి (35) ట్రాక్టర్ బోల్తాపడి మరణించినట్లు ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. మండలంలోని ద్వారక గ్రామం నుంచి గూడెం వరకు వెళ్లేందుకు ట్రాక్టర్ ఎక్కిన పరంధామ చారి నంబాల శివారు సమీపంలో ట్రాక్టర్ బోల్తా పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం లక్షెట్టిపేట ప్రభుత్వ దవాఖానకు తరలిస్తుండగా మృతి చెందినట్లు వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ఎస్ఐ తెలిపారు.

30 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

మంచిర్యాల అర్బన్, జనవరి 23 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ నగర్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన 30 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పట్టుకున్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని మంచిర్యాల ఎంఎల్ఎస్ పాయింట్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శ్రీనివాస్ రావ్, కే సుదర్శన్ రెడ్డి, లక్ష్మయ్య, డీటీ వరదరాజులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రత్యేక సర్వసభ్య సమావేశం

వేమనపల్లి, జనవరి 23 : వేమనపల్లి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉదయం 11.30 గంటలకు బ్లాక్ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో లక్ష్మయ్య తెలిపారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి అభివృద్ధి ప్రణాళికలు తయారు చేస్తామని తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, మండల అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

పంచాయతీ కార్యదర్శుల మండల కమిటీ

సరిగమల సదయ్య

కోటపల్లి, జనవరి 23 : తెలంగాణ పంచాయతీ కార్యదర్శి ఫెడరేషన్ కోటపల్లి మండల కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా సరిగమల సదయ్య, ఉపాధ్యక్షుడిగా చిక్రం తిరుపతి, తనుగుల శైలజ, బానోత్ సత్యనారాయణ, దర్శనాల కమలాకర్, ప్రధాన కార్యదర్శిగా బొల్లం సందీప్, జాయింట్ సెక్రటరీలుగా చెన్న శ్రీవిద్య, తోకల రమేశ్, కుడిమెత రమేశ్, కోట శ్యామల, కోశాధికారిగా రాళ్లబండి సంతోష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సద్దనపు శిల్ప, గోమాస సమ్మయ్య, శెగ్యం వెంకటేశ్వర్, ఆత్రం రవికుమార్, క్రీడలు, సాంస్కృతిక విభాగం కార్యదర్శులుగా మద్ది శివ కృష్ణ, ఆండ్రాజ్ రాజశేఖర్, ప్రచార కార్యదర్శులుగా గుండెపు అనిల్ కుమార్, గోదారి తిరుపతి, కమిటీ సభ్యులుగా తాళ్ల రాజన్న, గట్టు స్వర్ణ, అజ్మీరా రమాదేవి, ఇస్లావత్ తిరుపతి, రత్న దామోదర్ రెడ్డి, సలహాదారులుగా పచ్చిక శ్రీనివాస్, ఎంఏ తాజొద్దీన్‌ను ఎన్నుకున్నారు.

ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి

సుభాష్ చంద్రబోస్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నిర్వాహకులు

తాండూర్, జనవరి 23 : మండల కేంద్రంలోని సేవాజ్యోతి శరణాలయంలో మంగళవారం స్వాత్రంత్ర్య సమర యోధుడు సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శరణాలయం వ్యవస్థాపక అధ్యక్షురాలు గజ్జెల్లి శ్రీదేవీ మల్లేశం మాట్లాడుతూ చంద్రబోస్ చేసిన త్యాగనిరతిని కొనియాడారు. అనంతరం స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శరణాలయం మానసిక దివ్యాంగులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి

విద్యార్థులతో కలిసి విజయకేతనం చూపిస్తున్న వ్యక్తిత్వ వికాస నిపుణుడు, ప్రిన్సిపాల్

కాసిపేట, జనవరి 23 : విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని, అందుకు చదువు ఒక్కటే మార్గమని వ్యక్తిత్వ వికాస నిపుణుడు మద్దివేణి అర్జున్ పేర్కొన్నారు. మంగళవారం కాసిపేటలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఇంటర్, పదో తరగతి విద్యార్థులకు ప్రిన్సిపాల్ అందె నాగ మల్లయ్య అధ్యక్షతన పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యక్తిత్వ వికాస నిపుణుడు మద్దివేణి అర్జున్ విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. స్థిరమైన లక్ష్యాన్ని ఏర్పర్చుకొని నిరంతరం కృషి చేస్తే జీవితంలో తప్పకుండా విజయం సాధించవచ్చన్నారు. సాధించాలనే తపన, సంకల్పం, అంకిత భావం, క్రమశిక్షణ సూత్రాలను పాటించాలని వివరించారు. విజయం సాధించిన పలువురి సక్సెస్ స్టోరీలను వివరించారు. ఈ కార్యక్రమంలో సామాజిక చైతన్య వేదిక అధ్యక్షుడు పల్లె మల్లయ్య, చిన్న భీమయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రపతిని అవమానించడం సరికాదు

మాట్లాడుతున్న తుడుందెబ్బ, ఆదివాసీ విద్యార్థి సంఘం నాయకులు

కాసిపేట, జనవరి 23 : అయోధ్యలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ముఖ్య అతిథిగా పిలవకపోవడం అవమానించినట్లేనని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తుడుందెబ్బ, ఆదివాసీ విద్యార్థి సంఘం నాయకులు పేర్కొన్నారు. మంగళవారం కాసిపేట మండలంలోని కొండాపూర్ యాపలో తుడుందెబ్బ, ఆదివాసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఇలాంటివి రాబోయే రోజుల్లో పునరావృతమైతే తమ సంఘాల ద్వారా ఆందోళనలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెంద్రం హన్మంతు, ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ కిషన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాయిసిడం రమేశ్, తుడుందెబ్బ ప్రధాన కార్యదర్శి కుర్సింగ తిరుపతి, పెంద్రం శంకర్, చిక్రం రాందాస్, ఆడె రమేశ్, వెడ్మ కిరణ్ పాల్గొన్నారు.

బీసీలకు రూ.50 వేల కోట్లు కేటాయించాలి

మంచిర్యాల అర్బన్, జనవరి 23 : రాష్ట్ర బడ్జెట్ సమావేశంలో బీసీలకు 50 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని బీసీ సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. మంచిర్యాల పట్టణంలోని జన్మభూమి నగర్‌లో బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీ నుంచి ప్రారంభం కాబోయే రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో బీసీలకు 50 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల కోసం నాలుగు వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని, బీసీ బంధు పథకం ప్రవేశపెట్టాన్నారు. ఎంబీసీ కార్పొరేషన్‌కు రూ.2000 కోట్లు కేటాయించాలని, 12 బీసీ కులాల ఫెడరేషన్లకు జనాభా నిష్పత్తిలో రూ.2000 కోట్లు కేటాయించాలన్నారు. బీసీ స్టడీ సర్కిల్ రూ.200 కోట్లు కేటాయించడంతో పాటు మెస్ చార్జీలు స్కాలర్‌షిప్ పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, బీసీ నాయకులు తులా మధుసూదన్, శ్రీపతి రాములు, బీ కుమార్, అంకం సతీశ్, మగిడి రాజశేఖర్, తోకల వెంకటేశ్, ఆరెందుల రాజేశం తదితరులు పాల్గొన్నారు

లోవ భీమయ్యక్ జాతరకు వేళాయే..

- 26 నుంచి పెద్దాపూర్ కొలాంగూడలో మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు

ఆలయంలోని విగ్రహాలు

కాసిపేట, జనవరి 23 : కాసిపేట మండలంలోని పెద్దాపూర్ కొలాంగూడలో ఆదివాసీ గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ లోవ భీమయ్యక్ జాతర ఈ నెల జనవరి 26 నుంచి 28వ తేదీ వరకు మూడు రోజుల పాటు కొనసాగనున్నది. ప్రతి ఏడాదీ మూడు రోజుల పాటు కొలాం ఆదివాసీ గిరిజనులు తమ దైవాన్ని కొలుస్తూ గొప్ప పండుగగా జాతరను నిర్వహిస్తారు. ఆపదలను తొలగించి కోరిన కోరికలు నెరవేరుస్తూ పాడి పంటలు, కుటుంబాలను చల్లగా చూడాలని మూడు రోజులు లోవ భీమయ్యక్ దేవుడికి పూజలు చేస్తారు. ఈ మేరకు లోవ భీమయ్యక్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జాతరకు ఏర్పాట్లు చేస్తున్నారు. మూడు రోజుల పాటు జరిగే లోవ భీమయ్యక్ పూజా మహోత్సవ కార్యక్రమంలో మొదటి రోజు పూజా ప్రారంభోత్సవ కార్యక్రమాలతో గంగ స్నానం, సంప్రదాయ నృత్యాలు, నైవేద్యం, రెండో రోజూ పోచమ్మ నైవేద్యం, సంప్రదాయ పద్ధతులతో నృత్యాలతో పూజలు, మూడో రోజు చివరి రోజు ప్రత్యేక పూజా మహోత్సవాన్ని నిర్వహించడంతో జాతర ముగుస్తున్నది. ప్రతి ఏడాదీ మూడు రోజుల పాటు సాగే లోవ భీమయ్యక్ పూజా మహోత్సవానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు చుట్టు పక్కల జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి జాతరలో పాల్గొంటారు. పూజా మహోత్సవంలో పాల్గొని, దేవుడిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

పెద్దాపూర్ కోలంగూడలో లోవ భీమయ్యక్ ఆలయం

రేపటి నుంచి పాహుండి

కుపర్ లింగు స్వామి దీక్షలు

పాహుండి కుపర్ లింగు స్వామి విగ్రహం

కాసిపేట, జనవరి 23 : కాసిపేట మండలంలోని కుర్రేగడ్ గ్రామంలో ఆదివాసీ గిరిజనుల ఆరాధ్య దైవం పాహుండి కూపర్ లింగు స్వామి దీక్షలు ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఆదివాసీల సంస్కృతీ సంప్రదాయాలతో అత్యంత నియమ నిష్ఠతో దీక్ష స్వీకరణ కార్యక్రమానికి ఏర్పాట్లు చేస